**ఆఫ్రికన్ల కు సంబంధించిన ఇటీవలి ఘటనల పై విదేశీ వ్యవహారాల మంత్రి ప్రకటన**

మే 31, 2016

ఆఫ్రికన్ సమూహానికి చెందిన సభ్యులపై ఇటీవల జరిగిన ఘటనలు దురదృష్టకరమే కాదు చాలా బాధాకరం. ఒక తల్లిగా, విదేశీ గడ్డ పై కొడుకును పోగొట్టుకున్న ఆ తల్లి బాధను నేను అర్థం చేసుకోగలను. అది చాలా బాధాకరమైన అనుభవం.

ఆఫ్రికా తో భారత్ యొక్క చారిత్రాత్మక బంధాలు సోదరభావం మరియు సంఘీభావం అనే పునాది పై నిలబడివున్నాయి మరియు ఆఫ్రికా తో మన చారిత్రాత్మక స్నేహాన్ని మరియు దగ్గరి అభివృద్ధి భాగస్వామ్యాన్ని ఇటువంటి ఘటనలు పక్కదారి పట్టించటాన్ని మనము అనుమతించరాదు.

ఈ సంఘటనల గురించి విన్న వెంటనే, మా మంత్రాలయం ముందుగా ఆఫ్రికన్ దౌత్య సమూహాన్ని మరియు ఆఫ్రికన్ విద్యార్థి కమ్యూనిటి ని తనకు తానే సంపర్కం చేసింది. పరిస్థితిని నేను స్వయంగా పర్యవేక్షించాను మరియు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ నజీబ్ జంగ్ తో మాట్లాడి ఈ కేస్ ను త్వరిత గతిన విచారణ జరిపించాలని కోరాను. నేను ఇంకా గృహ మంత్రి శ్రీ రాజ్నాథ్ సింగ్ తో కూడా మాట్లాడాను మరియు ఆయన ఎక్కువ మంది ఆఫ్రికన్ కమ్యూనిటి నివసిస్తున్న ప్రాంతాలలో పోలీసు గస్తీ పెంచవలసిందిగా ఆదేశాలు జారీ చేసారు.

విదేశీ వ్యవహారాల రాజ్య మంత్రి జనరల్ (రిటైర్డ్) వి.కె. సింగ్ కూడా ఆఫ్రికన్ దౌత్య సమూహాన్ని కలిసి ఈ విషయములో ప్రభుత్వపు పూర్తి మద్దతు గూర్చి వారికి హామీ ఇచ్చారు. ఆఫ్రికన్ కమ్యూనిటి నివసిస్తున్న ముఖ్య మెట్రో నగరాలలో కూడా MOS సమావేశాలు జరుపుతారు. ఆయన తో పాటు కార్యదర్శి (ER) మరియు ఆయా నగర

పోలీసు కమిషనర్లు కూడా పాల్గొంటారు. ఇంకా ఈ విషయంలో చైతన్యం తేవటానికి మేము ఒక కాంపేన్ కూడా నిర్వహిస్తాము.

అన్నీ నేర చర్యలు జాతి పరమైన దాడులుగా అర్థం చేసుకోగూడదు. ఈ ఘటనకు సంబంధించిన CCTV ఫుటేజ్ చూపినట్లుగా, ఇది గూండాలు చేసిన పని మరి వాళ్ళు Mr. ఒలివీర్ ను రక్షించటానికి ప్రయత్నించిన పక్కన నిలబడివున్న భారత నాగరికులను కూడా కొట్టారు. ఈ దురదృష్టకర సంఘటన జరిగిన వెనువెంటనే ఢిల్లీ పోలీసు రంగంలోకి దిగారు. నేరాన్ని చేసిన ఇద్దరినీ ఇప్పటికే నిర్బంధం లోకి తీసుకొన్నారు మరియు మూడవ వ్యక్తికై వెదుకుతున్నారు.

భారత్ గాంధీ మరియు బుద్ధ ల నేల. జాతి వివక్షకి వ్యతిరేకంగా మేము నిరంతరం పోరాడాము. ఈ రాక్షసత్వానికి వ్యతిరేకంగా పోరాడే ఉద్యమానికి మహాత్మా గాంధీ నే స్వయంగా నడుముకట్టారు. జాతి వివక్ష అనేది మా మనస్సులలో ఎప్పుడూ వుండదు.

ఈ ఘటనలు ఒక ప్రత్యేక సమూహంపై ముందుగా పథకం వేసి చేసిన చర్యలు కాదు, ఇవి కేవలం సంఘ వ్యతిరేక మరియు నేర ప్రవృత్తి గలిగిన వ్యక్తులు యాధృచ్ఛికంగా చేసిన చర్యలు.

అయిన కానీ, ఇటువంటి దాడులను జరగకుండా చూడటం మన బాధ్యత మరియు ఆ బాధ్యత నిర్వర్తించడానికి మేము కృత నిశ్చయంతో వున్నాము. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చూసేందుకు కాను సంస్థాగత యంత్రాంగాలు నియమితమౌతాయని నేను మన ఆఫ్రికన్ స్నేహితులకు హామీ ఇస్తున్నాను. అందరూ ఆహ్వాన అనుభూతి పొందే దేశంగా భారత్ ఎల్లపుడూ వుంటుంది.

న్యూ ఢిల్లీ
మే 31, 2016